



శనివారం 23 మే 2026 పేజీలు : 10


# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

# బాలికల ఆరోగ్యమే దేశాభివృద్ధికి పునాది



అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో కౌమార బాలికల కోసం ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాలికల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.


## జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షల సేవలు

# అస్తవ్యస్తం

నెల రోజులుగా ల్యాబ్ సిబ్బంది గైర్హాజరు.

పరీక్షలు లేక వెనుదిరుగుతున్న రోగులు.

ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్న పేద ప్రజలు



# అధికారుల తప్పిదం వల్లే నా పట్టా భూమి సమస్య

అమెరికా నుంచి వచ్చిన రైతు
రవి శంకర్ 14 గుంటల భూమి ని మరొకరి పేరు పై నా మార్చిన
రెవిన్యూ అధికారులు ఐదు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతు
గ్రీన్ కార్డు గడువు సమీపిస్తున్నా న్యాయం లేకపోవడంతో జిన్నారం తహశీల్దార్
కార్యాలయం ఎదుట ధర్నా సంగారెడ్డి ఆర్డిఓ హామీ తో దీక్ష విరమింపజేసిన రవిశంకర్



**జిన్నారం/ప్రజాజ్యోతి** అమెరికాలో స్థిరపడిన ఓ రైతు తన స్వగ్రామం శివనగర్ లో ఉన్న తన పట్టా భూమి కోసం స్వదేశానికి పరుగెత్తుకొచ్చారు ఐదు నెలలుగా అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం దక్కకపోవడంతో విసుగెత్తిపోయి చివరకు జిన్నారం తహశీల్దార్ కార్యాలయం ఎదుటే దీక్షకు దిగారు, మండల పరిధిలోని శివనగర్ గ్రామానికి చెందిన రైతు రవి శంకర్ (82)కు చెందిన సర్వే నంబర్ 172లోని 14 గుంటల పట్టా భూమి ఉన్నది దీనిని సంబంధం లేని మరో వ్యక్తి పేరుపై రెవెన్యూ అధికారులు మార్చారు, ఈ విషయం తెలుసుకున్న రవి శంకర్ అమెరికా నుంచి హుటాహుటిన స్వగ్రామానికి చేరుకుని, గత ఐదు నెలలుగా రెవెన్యూ అధికారులను కలిసి తన భూమి హక్కుల కోసం పోరాడుతున్నారు. అయితే ఎవరూ తన సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా, ఆధారాలు చూపించినా అధికారులు స్పందించలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జిన్నారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు రవి శంకర్(82) ధర్నాకు దిగారు. "నా భూమిని తిరిగి నా పేరుపై నమోదు చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు" అంటూ స్పష్టం చేశారు. మరోవైపు జూన్ మొదటి వారంతో తన అమెరికా గ్రీన్ కార్డు గడువు ముగియనుందని, తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ న్యాయం కోసం ఇక్కడే ఉండాల్సి వస్తోందని కన్నీటి పర్యంతమయ్యారు. రైతు చేస్తున్న దీక్షకు స్థానికులు, రైతు సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారు. రెవెన్యూ శాఖ నిర్లక్ష్యంపై మండిపడుతూ, వెంటనే విచారణ జరిపి బాధిత రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఆర్డీవో రైతు రవిశంకర్ తో సెల్ ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో రవిశంకర్ దీక్ష నిర్మింప చేశారు.

# రైతులు అధైర్య పడకూడదు ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుంది





**కొడిపల్లి ప్రజా జ్యోతి మే 22** రైతులు చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పట్లూరి శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం విలేకరులతో శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు అధైర్య పడకూడదు అని టిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలను నమ్మవద్దని రైతు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు ఉద్యోగరీత్యా 34 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు పెంచడం సాహసోపేత నిర్ణయమని తెలిపారు అదేవిధంగా కార్మికులకు 15000 నుండి 25 వేల వరకు జీతాలు పెంచడం ఒక పెద్ద నిర్ణయం అన్నారు ఏది ఏమైనా తప్పనిసరిగా చివరికించే వరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా కొనుగోలు జరిగిన వెంటనే ఓటీపీ కొట్టిన వెంటనే 8 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు రైతులు అధైర్య పడకూడదు అని తెలిపారు అదే విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజునుండి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సయ్యద్ బాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమ శేఖులు యాదవ్ కొత్త శీను బురిగారి రఘు, ఫారుఖల్లి ఉప సర్పంచ్ మహేందర్ నాయక్ పోచ గౌడ్ ఎల్లా గౌడ్ రాయగిరి పాం శేఖర్ రాములు కొడపాక రవి మల్లేశం భూపాల్ రెడ్డి శ్రీనివాస్ మండల పరిధి గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కార్మికోద్యమ కెరటం పర్స సత్యనారాయణ

ఘనంగా 11వ వర్ధంతి వేడుకలు
నివాళులర్పించిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం



**నర్సాపూర్ మే 22 (ప్రజాజ్యోతి)** కార్మికోద్యమమే ఊపిరిగా, శ్రామిక లోకం సమస్యలపై అసెంబ్లీలో ప్రజా గొంతుకను వినిపించిన మహోన్నత నేత పర్స సత్యనారాయణ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం కొనియాడారు. నర్సాపూర్ ఎల్లంకి కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించిన పర్స సత్యనారాయణ, 19 ఏళ్ల ప్రాయంలోనే కార్మికరంగంలోకి అడుగుపెట్టి సీఐటీయూ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రజా పక్షాన పోరాటాలు చేస్తూ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో కార్మికుల గొంతుకగా నిలిచారని స్మరించుకున్నారు. 2015లో ఆయన మరణించినా.. ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో సదా నిలిచి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కడారి నాగరాజు, నర్సింలు, చంద్రయ్య, రుబ్బీ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ ఎన్నికల సందడి




**తూప్రాన్ (ప్రజాజ్యోతి), మే 22:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో జరుగనున్న కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగగా, వివిధ రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు భారీగా బరిలోకి దిగడంతో ఎన్నికల సందడి మరింత ఊపందుకుంది. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, నాచారం దేవాలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు రామునిగారి శ్రీశైలం గౌడ్, మామిడి వెంకటేష్‌లు కో-ఆప్షన్ సభ్యత్వానికి తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఇక బీఆర్ఎస్ పార్టీ తరఫున మన్నె శ్రీనివాస్, తలారి మల్లేష్ కూడా తమ నామినేషన్ పత్రాలను సమర్పించి పోటీలో నిలిచారు. దీంతో కో-ఆప్షన్ ఎన్నికల్లో రాజకీయ పోటీ మరింత రసవత్తరంగా మారింది. ప్రస్తుతం వరకు మొత్తం 10 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు సమాచారం.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామికవాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు.. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం.. పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్ లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే భరోసా







**ఎల్కేజీ నుంచి 5వ తరగతి వరకు అడ్మిషన్లపై ప్రత్యేక అవగాహన**

**ఉచిత సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య**

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 22:** మెదక్ జిల్లా తూప్రాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం భాగంగా తూప్రాన్ ఎంపీపీఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యా సదుపాయాలను గ్రామ ప్రజలకు, తల్లిదం డ్రులకు విస్తృతంగా తెలియ జేయాలని నిర్ణయిం చారు. సమావేశంలో ప్రధానో పాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, తూప్రాన్ గ్రామంలోని మూడు సంవత్సరాలు పైబడిన చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ (ఎల్కేజీ, యూకేజీ) తరగతులను ప్రారంభించినట్లు తెలిపారు. టిటిసి పూర్తి చేసిన ప్రత్యేక ఉపాధ్యాయురాలి ద్వారా ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తున్నారని చెప్పారు. చిన్నారుల కోసం ప్రత్యేక తరగతి గది, ఆట వస్తువులు, సబ్జెక్టులకు సంబంధించిన విద్యా చిత్రాలతో గదిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దినట్లు వివరించారు. అదేవిధంగా విద్యార్థుల సంరక్షణ కోసం ఆయాను కూడా నియమిం చినట్లు తెలిపారు. పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు ఫర్నిచర్, ఫ్యాన్లు, గ్రీన్ చాక్ బోర్డులు, కంప్యూటర్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫాంలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాగిజావ అందిస్తు న్నట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఎల్కేజీ నుంచి 5వ తరగతి వరకు పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, ఉమారాణి, ఇందిర, శ్రీలత, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు రేఖ, ఆయా మౌనిక, సిఆర్పి కన్యాలాల్, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బట్టి కుంట చెరువు కట్ట మరమ్మత్తు పనులు ప్రారంభం.




**అల్లాదుర్గం మే 22 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. గత వర్షాకాల వరద నీటి తాకిడికి బట్టి కుంట చెరువు కు గండి పడింది. తెగిపోయిన చెరువు కట్ట పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో శుక్రవారం మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారు. హెచ్ డి ఎఫ్ నిధుల కింద 16 లక్షలు మంజూరు కాగా ఇరిగేషన్ అధికారుల సమక్షంలో పనులు ప్రారంభించారు. గత ఏడాది భారీ వర్షాలకు అల్లాదుర్గం లోని బట్టి కుంట చెరువు గండి పడడంతో చెరువు కింద ప్రాంతం లో పంటలు కొట్టుకుపోయి 100 ఎకరాల వరకు వరి పంటకు నష్టం వాటిల్లింది. అలాగే అల్లాదుర్గం ప్రధాన రహదారిపై నీటి ప్రవాహం ఉండడంతో గ్రామానికి వెళ్లడానికి రాకపోకలు స్తంభించాయి. నీటిపారుదల శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో గండిపడిన చెరువులకు మోక్షం లభించింది ఈ పనులు ప్రారంభం కావడంతో ఆయకట్ట రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ సుబ్బలక్ష్మి, ఏ ఈ వైష్ణవి, ఇన్చార్జ్ ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపీ ఓ గంగారం వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, సర్పంచ్ల పురం మండల అధ్యక్షులు నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బాల కిషన్, ఆయా గ్రామాల సర్పంచులు మద్దూరి సౌమ్య, శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, శంకర్ నాయక్, మానే నాయక్, గ్రామ ఉపసర్పంచ్ పాండు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సాయిబాబా, నాయకులు సురేష్ గుప్తా, సురేష్ గౌడ్, బేతయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాపై సీ.ఐ కంగ్టి.వెంకట్రెడ్డి హెచ్చరిక జారీ!




**కల్హ్ ర్. 22.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని. సిర్గాపూర్ నిజాంపేట్ కంగ్టి. కల్హ్ ర్. గ్రామాలలో బక్రీద్ పండుగ నేపథ్యంలో గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కంగ్టి సీఐ వెంకట్రెడ్డి హెచ్చరించారు. సరైన ఆధారాలు, అనుమతులు లేకుండా పశువులను రవాణా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి పోలీసులకుసహకరించగలరు. సీ. ఐ తెలపడం జరిగింది.

## గడి పెద్దాపూర్ గ్రామంలో జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు.




**అల్లాదుర్గం మే 22 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. గత కొన్ని నెలలుగా జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, మండల పరిధిలోని గడి పెద్దాపూర్ , గోరు గుట్ట, పెద్ద చెరువు ప్రాంతాల్లో పగలు రాత్రి అని తేడా లేకుండా ట్రిప్పర్ల, టాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి అక్రమార్కులు గండి కొడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తీయాలంటే ప్రభుత్వానికి రుసుం చెల్లించవలసి ఉంటుంది. ప్రభుత్వానికి రుసుము చెల్లించిన ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకే మట్టి తరలించవలసి ఉంటుంది. కానీ మట్టి తవ్వకాలు నిర్వహించే అక్రమార్కులు గత కొన్ని నెలలుగా నిత్యం 10, 20 ట్రాక్టర్లతో అక్రమ మట్టి తరలింపు జరుగుతున్న దీనిపై ఏ అధికారి అటువైపు కన్నెత్తి చూసిన దాఖలు లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తవ్వకాలకు నాయకుల హస్తం ఉందని అందువల్ల అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అధికారుల పనితీరుపై పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తవ్వకాలను అరికట్టవలసిన మైనింగ్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సాధించి అక్రమ మట్టి దందాను అరికట్టాలని గడి పెద్దాపూర్ గ్రామస్తులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

**9వ వార్డు కౌన్సిలర్ రాజును అభినందించిన వార్డు సభ్యులు**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 22:** నారాయణఖేడ్ పట్టణంలోని 9వ వార్డులో తాగునీటి సమస్య నెలకొనడంతో వార్డు సభ్యులు కౌన్సిలర్ భాణాపూర్ రాజుకు సమాచారం అందించారు. సమస్యపై వెంటనే స్పందించిన కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి వాటర్ ట్యాంకర్ ద్వారా కాలనీలో నీటి సరఫరా చేయించారు. తక్షణమే స్పందించి ప్రజల సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ భాణాపూర్ రాజును వార్డు సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని కౌన్సిలర్ భాణాపూర్ రాజు పేర్కొన్నారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ సహకారంతో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

## జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షల సేవలు అస్తవ్యస్తం

**-నెల రోజులుగా ల్యాబ్ సిబ్బంది గైర్హాజరు.**

**-పరీక్షలు లేక వెనుదిరుగుతున్న రోగులు.**

**ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్న పేద ప్రజలు**



**జిన్నారం/ప్రజాజ్యోతి** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు నిర్వహించే సిబ్బంది నెల రోజులుగా విధులకు హాజరుకాకపోవడంతో, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వందల సంఖ్యలో వచ్చే పేషెంట్లకు వైద్యులు రక్త పరీక్షలు రాస్తున్నప్పటికీ, పరీక్షలు చేసే సిబ్బంది లేకపోవడంతో ల్యాబ్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆసుపత్రిలో రక్త నమూనాలు సేకరించే గది ఎప్పుడూ ఖాళీ కుర్చీలతోనే కనిపిస్తోందని రోగులు వాపోతున్నారు. “సిబ్బంది సెలవులో ఉన్నారు”, “ఆసుపత్రి పనిమీద వెళ్లారు” అంటూ అధికారులు సమాధానాలు చెబుతున్నారని, కానీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జ్వరం, షుగర్, వైరల్ ఇన్ఫెక్షన్ , రక్తహీనత వంటి అనారోగ్యాలతో వచ్చే రోగులకు పరీక్షలు అత్యవసరం అయినప్పటికీ, ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందకపోవడంతో ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తున్నదని బాధితులు చెబుతున్నారు. దీంతో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. “ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఉచిత వైద్యం అందుతుందని భావిస్తున్నాం. కానీ పరీక్షలు లేక బయటకు పంపించడం దారుణం. ప్రైవేట్ కేంద్రాల్లో పరీక్షలకు వందల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది” అంటూ పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, విధులకు నిర్లక్ష్యంగా దూరంగా ఉంటున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆసుపత్రిలో నిరంతరం అందుబాటులో ఉండే ల్యాబ్ సిబ్బందిని నియమించి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కోరుతున్నారు.

## భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు యువతకు ఆదర్శం






**: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య, ఆత్మగౌరవం, సమాన హక్కుల కోసం భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, సమానత్వ భావనతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్యమే దేశాభివృద్ధికి పునాది



-హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి





**అందోలు మే23, (ప్రజాజ్యోతి):** అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో కౌమార బాలికల కోసం ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాలికల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. కిషోర బాలికల ఆరోగ్యం భవిష్యత్ తరాల శ్రేయస్సుకు ఎంతో ముఖ్యమని, వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవస రమని తెలిపారు. ప్రభుత్వం బాలికల ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని చైర్మన్ వివరించారు. బాలికలు ఆరోగ్యంతో పాటు విద్య లోనూ ముందుండాలని, చదువు ద్వారా సమా జంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాం క్షించారు. క్యాంపులో బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్, ఎత్తు, బరువు తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం చైర్మన్ కృష్ణారెడ్డి హాజరైన బాలికలకు ఆరు రకాల పుస్తకాలను అందజేసి విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఇంచార్జి సూపరింటెండెంట్ అశోక్, డాక్టర్ నితిన్, డాక్టర్ బాంధవి, మెప్మా టీఎంసీ బిక్షపతి గౌడ్, మెప్మా ఆర్పీలు, ఆశా వర్కర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**రాయికోడ్ మే 22 (ప్రజా జ్యోతి):** మండలంలోని మార్కెట్ యార్డు మరియు సింగీతం, నల్లంపల్లి సొసైటీలో జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంజయ్య ప్రారంభించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర ప్రకటించిందని, ప్రతి ఎకరానికి గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే జొన్నలను విక్రయించి లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ సతీష్ కుల్కర్ణి, మాజీ జడ్పీటీసి మల్లికార్జున్ పటేల్, మాజీ ఎంపీపీ బస్వరాజ్ పటేల్, సర్పంచులు గురుదాస్, బస్వరాజ్, మాజీ సర్పంచ్ కేదారనాథ్, మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్లు నజీర్ అహ్మద్, నాగశెట్టి, వ్యవసాయ అధికారి సారిక, ఏఈఓలు, పిఎసిఎస్ సెక్రటరీలు విజయ్, మహబూబ్, నాయకులు రఫీక్, బాలయ్య, స్వామిదాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ పనులు వెంటనే ప్రారంభించాలి.

ప్రజాధనాన్ని వృథా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

దొడ్ల వెంకట్,తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... సదాశివపేట పట్టణంలోని గంజి మైదా నంలో గత రెండు సంవ త్సరాల క్రితం శంకుస్థాపన చేసి వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ ను ప్రారం భించారు. కానీ పనులు మధ్యలో ఆగిపో వడం వలన నిర్మించిన సగ భాగం కూడా పగుళ్లకు గుం వుతుంది రెండు సంవత్సరాలు అయినా గాని పనులను పునః ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యమా కాంట్రాక్టు నిర్ల క్ష్యమా అర్థం కావడం లేదు. 8 కోట్లతో నిర్మించబడిన ఈ యొక్క మార్కెట్ యార్డ్ ను మధ్యలో ఆపడం దారుణమైనటువంటి చర్య అని జిల్లా కలెక్టర్ గారు వెంటనే చొరవ తీసుకొని ఈ యొక్క ఆగిపోయిన మార్కెట్ యార్డ్ పనులను వెంటనే ప్రారంభించాలని మార్కెట్ యార్డ్ లేకపోవడం వలన వీధి వ్యాపారులు తోపుడు బండ్లు వేసుకొని తిరిగి వ్యాపారం చేసుకోవడం వలన వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతే కాకుండా బుధవారం మార్కెట్లో ప్రజలు అధిక సంఖ్యలో రావడం వలన దొంగలకు అణువుగా మారుతుందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ యొక్క వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ ను ప్రారంభించాలని ఆయన అన్నారు.అంతే కాకుండా ప్రజా ధనాన్ని వృథా చేస్తూ సదాశివపేట పట్టణంలో ఇంకా చాలా చోట్ల నిర్మించి నిరుపయోగంగా చాలా ఉన్నాయి. వాటన్నిటిపై కూడా చర్య తీసుకోవాలని అన్నారు.

## జొన్న వంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.

క్వింటాల్ జొన్నలకు 3699రుపాయల మద్దతు ధర.

**టిజిఐఐసి చైర్మెన్ నిర్మలజగ్గారెడ్డి**



మండల పరిధిలోని గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ కేంద్రం లో సొసైటీ చైర్మెన్ ఎల్. శ్రీకాంత్రెడ్డి అధ్యక్షతన జొన్నల కొనుగోలు కేంద్రం,గొల్లపల్లి సొసైటీ కేంద్రంలో, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాలను టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మలజగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాటా డుతూ రబీలో కొండాపూర్, ప్రాంతంలో రైతులు జొన్న పంటను అత్యధికంగా సాగుచేశారన్నారు. ప్రభు త్వం క్వింటాల్ జొన్నలకు 3699రుపాయల మద్దతు ధర కల్పిస్తుందన్నారు. మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించి లాభాలు పొందాల న్నారు. కొండాపూర్ మండలాల పరిధిలోని రైతులు ఈ అవకా శాన్నీ వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషిచేస్తుందన్నారు. రైతు పండించిన ప్రతి వంటను చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రైతులు జొన్న పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్లు మాణిక్రెడ్డి, ఆత్మకమిటీ చైర్మెన్ వై.ప్రభు, డిసిఎం అధికా రులు ఆంజనేయులు, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షు డు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,మన్సన్పల్లి గ్రామ సర్పంచ్ రాంచేందర్ రెడ్డి,ఆయా గ్రామాల పార్టీ సర్పంచ్లు, నాయకులు కిషన్ నాయక్, ప్రభాకర్, అశోక్, జాకీర్, బాల్ రాజ్ గౌడ్, సత్యనారాయణ వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది తదితరులున్నారు.

# అవినీతి విచారణ పై అధికారుల మౌనమేల



అవినీతిపై పంచాయతీ అధికారుల చర్యలు శూన్యం.
విచారణకే పరిమితమైన పంచాయితీ అధికారులు.
జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో 15వ ఆర్థిక పంచాయతీ నిధులు 7లక్షలు గ్రామపంచాయతీ ఖాతాలో నుండి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్,పనిచేయకుండానే పంచాయతీ డబ్బులు విత్ డ్రా అనే కథనం ప్రజా జ్యోతి దినపత్రికలో ఏప్రిల్ 22న ప్రచురించడంతో స్పందించిన పంచాయితీ అధికారి డిఎల్పిఒ ఏప్రిల్ 22న విచారణ చేసి నివేదిక పై అధికారులకు అందిస్తామని తెలిపి నెల రోజులు కావస్తున్న అవినీతిపై అధికారుల చర్యలు శూన్యమయ్యాయి.

**ఆధారాలతో అవినీతి జరిగిన జిల్లా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం.**

విచారణ చేసి నేలలు గడుస్తున్న అవినీతిపై ఎలాంటి చర్యలు లేవు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
22 Apr 2026 - Page 5

ప్రజా జ్యోతి కథనానికి స్పందన
నిధుల దుర్వినియోగంపై విచారణ చేసిన డీఎల్పీఓ అనిత

కొండాపూర్ ప్రజా జ్యోతి : మునిదేవునిపల్లి గ్రామపంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగిందంటూ గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం ఈ నెల 11న ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. గ్రామంలో పీర్లబాయి రిపేర్ పేరిట రూ. 7. 25 లక్షలు పనులు చేయకుండానే డ్రా చేశారన్న ఆరోపణలపై మంగళవారం డీఎల్పీఓ అనిత, ఎంపీడీవో వేణుగోపాల్ గ్రామపంచాయతీకి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరిగాయా లేదా అన్నదానిపై ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలనకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ అనిత మాట్లాడుతూ, రికార్డులను పరిశీలించి పూర్తి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తామని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి**

అధికారుల బదిలీల తర్వాత చర్యలు ఉంటాయని వినికిడి అధికారులు బదిలీపై వెళ్ళిపోతే చర్యలు ఎలా తీసుకుంటారు విచారణ జరిపి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అక్రమాలు చేస్తున్న పంచా యతీపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వేరే గ్రామాలు కూడా అవినీతికి పాల్పడే అవకాశం ఉంటాయి దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజలు కోరుతున్నారు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**



ప్రజాజ్యోతి
11 Apr 2026 - Page 6

పనిచేయకుండానే 7,00,000/- పంచాయతీ డబ్బులు విత్డ్రా

# తీవ్ర గాలులు, వర్షాల నేపథ్యంలో జోగిపేటలో విద్యుత్ నిలిపివేత

## -చెట్ల కొమ్మల తొలగింపు పనుల కోసం

## శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అంతరాయం



**అందోలు, మే 22, (ప్రజాజ్యోతి):** తీవ్రమైన గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భద్రతా చర్యల భాగంగా జోగిపేట పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఏఈ విడుదల చేసిన ప్రకటనలో మే 23 శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ లైన్లకు తగిలే ప్రమాదం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను సురక్షితంగా ఉంచడం, ప్రమాదాలను నివారించడం కోసం ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యుత్ నిలిపివేత సమయంలో ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు. అవసరమైన పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం వల్ల వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే అత్యాధునిక వైద్యం

**2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్లతో అరుదైన ఘనత**

**సాధించిన నిమ్స్‌వైద్య రంగంలో తెలంగాణ**

**దేశానికే ఆదర్శమన్న దామోదర్ రాజనర్సింహా**



**అందోలు, మే 22, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ వైద్య రంగం మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. నిమ్స్ ఒకే ప్రభుత్వ ఆస్పత్రిగా 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు విజయవంతంగా పూర్తి చేసి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ ఘనతపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హర్షం వ్యక్తం చేస్తూ నిమ్స్ వైద్య బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ అత్యాధునిక వైద్య సేవలు అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మరోసారి నిరూపించిందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కిడ్నీ మార్పిడి వంటి ఖరీదైన వైద్య సేవలను కూడా పేదలకు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేలాది మంది రోగులకు ప్రాణభిక్ష లభించిందన్నారు. శస్త్రచికిత్సలతో పాటు జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే గాంధీ హాస్పిటల్ లో అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు, అలాగే టిమ్స్ హాస్పిటల్ లో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. 1989లో ప్రారంభమైన కిడ్నీ మార్పిడి సేవలు ఇప్పుడు 2 వేల విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్ల మైలురాయిని చేరుకోవడం ప్రభుత్వ వైద్యరంగ అభివృద్ధికి నిదర్శనమని మంత్రి అభిప్రాయపడ్డారు. నిమ్స్‌లో క్లిష్టమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్‌ప్లాంట్లు, రోబోటిక్ ట్రాన్స్‌ప్లాంట్లు విజయవంతంగా నిర్వహించడం వైద్య రంగంలో తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని, పేదలకు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహా స్పష్టం చేశారు.

# కార్మికుల కనీస వేతనాల పెంపుపై హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



**నారాయణఖేడ్, (ప్రజాజ్యోతి) మే 22:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. సభ్యులు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా బైండ్ల కృష్ణ ఎంపిక



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 22:** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని తలేలమ్మ గ్రామ శివారులో ఎల్లమ్మ టెంపుల్ సన్నిధిలో జాతీయ తెలుగు దినపత్రిక సందేశ టైమ్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందేశ టైమ్స్ వ్యవస్థాపకులు ఒ సీఈఓ శెట్టి వెంకట్ గౌడ్, పబ్లిషర్ కాశే అమృత మరియు బృందం ఆధ్వర్యంలో బోరంచ గ్రామానికి చెందిన స్థానికం తెలుగు దినపత్రిక సబ్ ఎడిటర్ బైండ్ల కృష్ణను నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం బైండ్ల కృష్ణ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర వైస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన సందేశ టైమ్స్ వ్యవస్థాపకులు ఒ సీఈఓ శెట్టి వెంకట్ గౌడ్, పబ్లిషర్ కాశే అమృత మరియు బృందానికి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందేశ టైమ్స్ స్టేట్ బృంద సభ్యులు, ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జీలు, డివిజన్ ఇన్‌ఛార్జీలు, వివిధ మండలాల రిపోర్టర్లు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ దారులు లైవ్ వెరిఫికేషన్ చేసుకోవాలి

**సికింద్రాబాద్ :** ఆసరా పెన్షన్ లబ్ధిదారులు లైవ్ వెరిఫికేషన్ అప్డేట్ కచ్చితంగా చేసుకోవాలని సికింద్రాబాద్ మండల్ రెవెన్యూ ఆఫీసర్ పాండు నాయక్ మీడియాకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు అందిస్తున్న ఆసరా పింఛన్ లైవ్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టిందని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సికింద్రాబాద్ మండల్ పరిధిలోని 17500 మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల లైవ్ వెరిఫికేషన్ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ తీసుకునే లబ్ధిదారున్ని లైవ్ స్కానింగ్ ఫోటో సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి తీసుకుంటున్నారని తెలిపారు. ఫోటో తీసుకునే సమయంలో కచ్చితంగా ఆధార్ కార్డు నెంబరు నమోదు చేసి చేస్తున్నామని వివరించారు. కొన్ని ప్రాంతాలలో స్థానికంగా ఉన్నటువంటి నాయకుల సహకారంతో కమ్యూనిటీ హాల్లో నీడ పట్టున ఉండేవిధంగా లబ్ధిదారులకు సమాచారాన్ని అందించి లైవ్ వెరిఫికేషన్ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల జూన్ 15వ తేదీ వరకు లైవ్ వెరిఫికేషన్ సికింద్రాబాద్ మండల పరిధిలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని లైవ్ వెరిఫికేషన్ ఫోటో దిగాల్సిందిగా కోరారు. లైవ్ వెరిఫికేషన్ లో ఫోటో దిగని మునుముందు ఈ ఆసరా పింఛన్ కి అనర్హుల్ల జాబితాలో చేరుస్తామని తెలిపార. కొన్ని అన్యాయ కారణాలవల్ల సాఫ్ట్వేర్ అప్డేట్ తో పాటు నెట్వర్క్ మొరా ఇస్తే తాత్కాలికంగా సేవలు నిలిపి తిరిగి కొనసాగిస్తామని తెలిపారు.

## మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ -

**సికింద్రాబాద్:** ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సోమ సుందరం వీధి, మక్తాల ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తల జలంధర్ గౌడ్ ప్రారంభించారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 1000 మందికి పైగా చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.మజ్జిగ స్వీకరించిన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా జలంధర్ గౌడ్ మాట్లాడుతూ, "ఎండ తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించడమే మా లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఫౌండేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు పేరుపేరునా ధన్యవాదాలు" అని తెలిపారు. అలాగే "ఎండ తీవ్రతను తగ్గించుకోవాలంటే ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జె.వి. సూర్య ప్రకాష్, హరికుమార్, ప్రసన్నకుమార్, మహేష్ పూజ, వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, జె.వి. భాస్కర్, సులోచన, నరేష్ కుమార్, కృష్ణ, శివకుమార్, వెంకట మోహన్, కిరణ్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

**యాదాద్రి భువనగిరి** కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం లో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి, యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ రావు, యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాల్ ఛైర్పర్సన్లు మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.....

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**

**జగిత్యాల:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం, పెగడపల్లి మండలంలోని బతికెపల్లి ఆరవెల్లి గ్రామల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు

## సొసైటీ కేంద్రాలలో సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయంలో వినతి.

**వడ్ల కొనుగోలు కేంద్రల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ఎమండల పరిధిలో గల సొసైటీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మండల తాసిల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రల్లో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. సమయానికి వడ్లను కొనుగోలు వడ్లను చేయాలని రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై ,కొనుగళ్లలో అవకతవకలకు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి.ధాన్యం లిఫ్టింగ్ చేసిన తరువాత ఆలస్యం చేయకుండా వారం రోజుల్లో డబ్బులు ఖాతాల్లో వెయ్యాలి.అకాల వర్షంని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బంది కలుగకుండ మౌలిక వసతులు సమకూర్చాలని వినతి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శివ, నాయకులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ,వెంకట్ రెడ్డి, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంర్ఫ్ నిధుల సహాయం నిరుపేదలకు కొండంత వరం :

**మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్**



**కల్హే ర్. 22.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేల్ నియోజకవర్గ పలు మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు ఈరోజు ఆర్థిక సాయం అందించిన మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్ మాట్లాడుతూ. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన దాదాపు రూ.1,34,000 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆపద కాలంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కె. శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.